క్లుప్తంగా

పాఠశాలలో వైద్యశిబిరం

కాళేశ్వరం: మహదేవపూర్ కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 43 మందిని పరీక్షించి అందులో ఇద్దరి రక్త నమూనాలు సేకరించి, మలేరియా రాపిడ్ పరీక్షలు చేశారు. అనారోగ్య సమస్యలకు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. శానిటేషన్ పరిశీలించి పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ వైద్యశిబిరంలో వైద్య సిబ్బంది నీరజ, ఆడప రాజరమణయ్య, హేమలత, వెంకటమ్మ, ఆశ వర్కర్లు శైలజ, మాధవి, రుద్ర, ప్రేమలత, మల్లేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ మహానంది పురస్కారానికి ఎంపిక

భూపాలపల్లి అర్బన్: జాతీయ మహానంది పురస్కారానికి స్థానిక రెన్‌స్టార్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ఎంపిక అయినట్లు రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ నాని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంస్థ వారు పలు ఆధ్యాత్మిక సేవా రంగాల్లో రాష్ట్ర కళా ఉత్సవాలలో పలు నృత్య ప్రదర్శనలు చేసేందుకు గుర్తించి నృత్య విద్యార్థులు త్రిపుర, స్హార్లియ, అద్విక, హర్షిని, మేఘన, శ్రీ హర్షిని, నిహీరా, దేవర్శిని, భవ్య శ్రీ, ఆధ్యా, వినీషా, భవిష్య, రియాన్షి, ఆరోహిలను జాతీయ మహానంది అవార్డు పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.

డ్రెయినేజీలను నిర్మించాలి

చిట్యాల: మండల కేంద్రంలో రోడ్డు పైనే నీరు నిలిచి ఉండడం మూలంగా ప్రజలకు ఇబ్బంది మారిందని ప్రభుత్వం వెంటనే డ్రెయినేజీలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగోమ్ముల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలిచి రోడ్డు పక్కన ఉన్న షాపుల వద్ద నిల్వ ఉండడం వలన నీరు అంతా దుర్వాసన వస్తుందని అన్నారు. దోమలు విపరీతంగా ఉంటున్నాయని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వాపోయారు.

'విద్యారంగానికి అన్యాయం'

కాటారం: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని కనీసం 15 శాతం నిధులు ఇవ్వలేదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ ఆరోపించారు. మండల కేంద్రంలో భారత విద్యార్థి సమైక్య(ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు 7 శాతం నిధులు ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లపై అసెంబ్లీలో మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ సభ్యులు ఇప్ప అఖిల్, సందీప్ పాల్గొన్నారు.

జేబు దొంగ హల్‌చల్

కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి మేడిగడ్డ బరాజ్ వద్ద జేబుదొంగ హల్‌చల్ చేశాడు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం వందల సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో భూపాలపల్లికి చెందిన ఓ దొంగ పార్టీ నాయకుడి జేబు నుంచి రూ.11వేలు, మరో వ్యక్తి నుంచి రూ.వెయ్యి దొంగిలించాడు. అంతలోనే దొంగ మరో వ్యక్తి వద్ద దొరికిపోవడంతో దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. వెంటనే పోలీసులకు అప్పగించారు. గతంలో కూడా పర్యటనల నేపథ్యంలో జేబు దొంగలు హల్‌చేశారని పలువురు వాపోయారు.

నియామకం

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను శుక్రవారం ఏకగ్రీవంగా నియమించారు. మండల యూత్ అధ్యక్షుడిగా చిట్టెం సాయి, ఉపాధ్యక్షుడిగా గార్లపాటి క్రాంతి కుమార్‌ను ఎన్నుకున్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, సైయ్యద్ హుస్సేన్ ఉన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయాలి



చిట్యాల: మాట్లాడుతున్న అకడమిక్ మానిటరింగ్ అధికారి లక్ష్మణ్

రేగొండ: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు వెలికితీసి సృజనాత్మకతను జోడించి పరీక్షకు సన్నద్ధం చేయాలని అకడమిక్ మానిటరింగ్ అధికారి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలో ఎంపికైన రిసోర్స్ పర్సన్‌లకు జాతీయ సాధన పరీక్ష కోసం గణిత శాస్త్రం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంపూర్ణ మానవ సామర్థ్యాన్ని సాధించేందుకు, న్యాయబద్ధమైన సమాజాన్ని స్థాపించేందుకు విద్య మౌలికమైనదని అన్నారు. నవంబర్‌లో జరగబోయే జాతీయ సాధన పరీక్షలో 3వ, 6వ, 9వ తరగతి విద్యార్థులలోని అభ్యసన సామర్థ్యాలను జాతీయ స్థాయిలో పరీక్షించనున్నట్లు తెలిపారు. మన విద్యార్థులను దేశ స్థాయిలోనే ముందు వరుసలో ఉండేట్టుగా శిక్షణను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులు శ్యామ్‌సుందర్ రెడ్డి, రాంబాబు, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

రిసోర్స్ పర్సన్లకు శిక్షణ

భూపాలపల్లి అర్బన్: జాతీయ సాధన పరీక్ష నిర్వహణ కోసం శుక్రవారం జిల్లాలోని రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ దేవానాయక్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన ఆర్‌పీలకు జాతీయ సాధన పరీక్ష కోసం సాంఘిక, భౌతిక, జీవశాస్త్రం విషయాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ సాధన పరీక్షలో 3, 6, 9 తరగతి విద్యార్థుల్లోని అభ్యసన సామర్థ్యాలను జాతీయ స్థాయిలో పరీక్షించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన ఆర్‌పీలు కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి విద్యార్థులను సమయత్తం చేసే విధంగా చుడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీఈజీ రవీందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిప్రసన్న, విషయ నిపుణులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్‌రావు

రేగొండ: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల కోసం పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాలుసాని తిరుపతి రావు, ఉపాధ్యక్షుడు సరోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు గన్‌రెడ్డి లింగారెడ్డి, జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, బండారి రవి, గాలిఫ్, కుమార్, గోగుల ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న హఫీజ్

చిట్యాల: విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని కాకతీయ హైస్కూల్ డైరెక్టర్ యండి.హఫీజ్ అన్నారు. శక్రవారం కాకతీయ హైస్కూల్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండా రమేశ్, కుమారస్వామి, సంపత్ కుమార్, మూగల రేణుక, రమాదేవి, విజేత, భాను, అనూష్, అస్పియా, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



మాట్లాడుతున్న రాజేందర్‌గౌడ్

ములుగు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట వేసిందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంచర్ల ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నడు లేని విధంగా 25 శాతం నిధులు వ్యవసాయానికి కేటాయించడం హర్షించదగిన విషమని అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీకి బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించినదుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

తల్లిపై కొడుకు దాడి



అంబులెన్స్‌లో వైద్యం చేస్తున్న సిబ్బంది

మొగుళ్లపల్లి: మతిస్థిమితం కోల్పోయిన ఓ కుమారుడు తల్లిపై దాడిచేసిన ఘటన మండలంలోని కొర్కిశాల గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొర్కిశాల గ్రామానికి చెందిన అప్పం రాజుకుమార్ కొంతకాలంగా అప్పుడప్పుడు మతిస్థిమితం కొల్పోతూ వింతగా ప్రవర్తించేవాడు. ఈ క్రమంలో పలుసార్లు గ్రామస్తులపై కూడా దాడులకు పాల్పడ్డాడు. ఈ రోజు అతడి తల్లి అప్పం సమ్మక్కపై రోకలితో కర్కాశంగా దాడి చేశాడు. దీంతో ఆమె అపస్మారక స్థితికి వెళ్లింది. గమనించిన బంధువులు 108కు సమాచారం అందించి వరంగల్ లోని ఓ ఆస్పత్రికి తరలించారు. సమ్మక్క పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

గాలులతో విరిగిపడిన చెట్టుకొమ్మ



లక్ష్మీపురం వద్ద విరిగిపడిన చెట్టు



చికిత్స పొందుతున్న పైలెట్ రషీద్

- 108 అంబులెన్స్ పైలెట్‌కు తీవ్ర గాయాలు

వెంకటాపురం(ఎం): ఈదురుగాలులకు మండలంలోని లక్ష్మీపురం వద్ద (రామప్ప రహదారిలో) శుక్రవారం చెట్టు కొమ్మ విరిగి పడడంతో 108 అంబులెన్స్ పైలెట్ మహ్మద్ రషీద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ములుగుకు చెందిన రషీద్ గణపురం మండలంలో 108 అంబులెన్స్ పైలెట్‌గా విధులు నిర్వహించేందుకు ద్విచక్రవాహనంపై ములుగు నుంచి గణపురం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బలమైన ఈదురుగాలులకు లక్ష్మాపురం వద్ద చెట్టుకొమ్మ విరిగి ద్విచక్రవాహనంపై వెళ్తున్న రషీద్‌పై పడింది. దీంతో రషీద్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జక్కుల సతీష్ గాయపడిన రషీద్‌ను చికిత్స నిమిత్తం ములుగు ఆస్పత్రికి తరలించారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన

భూపాలపల్లి అర్బన్: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ శాతం నిధులు కేటాయించడం పట్ల ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శుక్రవారం జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు ఏ మాత్రమూ సరిపోవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, స్వామి, రఘు, చరణ్, చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ



కాళేశ్వరం: మహదేవపూర్ సీఐగా కె.రామచంద్రరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో సీసీఎస్–3 సీఐగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. మహదేవపూర్ సర్కిల్‌లో కాళేశ్వరం ఎస్సై భవానీసేన్ ఘటన, మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఓ అధికార పార్టీ నాయకుడు నృత్యం చేసిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గతంలో మహదేవపూర్ సీఐగా పనిచేసిన బి.రాజేశ్వర్‌రావును ఐజీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం విదితమే. దీంతో నెల రోజులుగా సీఐగా ఎవరికీ పోస్టింగ్ ఇవ్వలేదు.

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రేఖ అశోక్

గణపురం: గణపురం ఎస్సైగా రేఖ అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గణపురం ఎస్‌ఐ మచ్చ సాంబమూర్తి భూపాలపల్లి సీసీఎస్‌కు బదిలీ కాగా.. ములుగులో వీఆర్‌లో ఉన్న అశోక్ గణపురం ఎస్‌ఐగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



వల్లెకుంటలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న సిబ్బంది

మల్హర్: మండలంలోని వల్లెకుంట, కొయ్యూరు, దుబ్బపేట గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది శుక్రవారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గ్రామల్లో పేరుక పోయిన చెత్తా చెదరాన్ని తొలగించి, డ్రెయినేజీలను శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇళ్లలోని నిల్వ ఉంచిన పాత టైర్లను, కూలర్లు, వాడి పడేసిన మద్యం సీసాలు, పగిలిన కుండలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వాటిని ఎప్పటికప్పుడు బోర్లించి ఉంచాలని గ్రామస్తులకు సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి ఆహారం మాత్రమే తినాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నరేష్, ప్రసాద్, ప్రవీణ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నోట్ బుక్స్ అందజేస్తున్న గఫార్ ఖాన్

మంగపేట: మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన హబీబ్ మెడికల్ షాపు యజమాని గఫార్ ఖాన్ శుక్రవారం నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ప్రతీ ఏటా తనవంతు సాయంగా నోటు పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, అనిల్‌కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు



అవగాహన కల్పిస్తున్న ముస్కాన్ టీం సభ్యులు

కాటారం: చిన్నారులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్సై బాలకిషన్ హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. బాలకార్మికుల గురించి ఆరా తీశారు. బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని అవగాహన కల్పించారు. బాలకార్మికులతో పని చేయించడం నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శైలజ, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, కానిస్టేబుల్ సవిత, సుష్మిత, చైల్డ్‌లైన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న ఎస్సై తిరుపతి రావు

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతరామ్‌పురం గ్రామంలో కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు ఎవరైన కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని ఎవరూ చెపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని టేకులగూడెం గ్రామంలో శుక్రవారం పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానితులు, అపరిచితులు గ్రామంలోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున గ్రామస్తులు ఎవరూ చేపల పట్టడానికి గోదావరికి, వాగులకు వెళ్లద్దని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు.

విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు



ప్రభుత్వ ఆస్పత్రిలో జ్వర పీడితులు



చికిత్స చేస్తున్న వైద్యులు

వెంకటాపురం(కె): మండలంలో రోజు రోజుకు సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతుంది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవటంతో గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో ప్రజలు దోమల బారిన పడి రోగాలకు గురవుతున్నారు. మండల కేంద్రంలో పాటు గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ రోజు ప్రభుత్వ వైద్యశాలకు సూమారు 200 మందికి పైగా రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. జ్వర పీడితులు పెరగటంతో ఆస్పత్రిలోని బెడ్స్ కాళీగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

జ్వరంతో యువకుడి మృతి

వెంకటాపురం(కె) మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలో జ్వరంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రాచపల్లి గ్రామానికి చెందిన వాసం వెంకటేష్(31) మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడని తెలిపారు. కాగా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిర్వహించారు. జ్వరం తగ్గక పోవటంతో మెరుగైన వైద్య కోసం భద్రాచలం వైద్యశాలకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



మంగపేట: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి వైశాలి



వాజేడు: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మంగపేట: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి వైశాలి అన్నారు. మండలంలోని కొత్తూరుమొట్లగూడెం పంచాయతీ పరిధిలోని తొండ్యాలలక్ష్మీపురంలో వైద్యాధికారి వైశాలి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న 13 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి ర్యాపిడ్ ఫీవర్ పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ శారద, ఏఎస్‌ఎం జయ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సింహాసాగర్‌లో..

మండలంలోని వాడగూడెంలో చుంచుపల్లి వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులతో పాటు 47 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్ష చేయగా మలేరియ నెగటీవ్‌గా తెలిందన్నారు. అనంతరం గ్రామాంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ రాంబాయి, ఏఎన్‌ఎం సారమ్మ, ఆశ కార్యకర్తలు నాగమణి, అనిత పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మంగపేట: వాడగూడెంలో..

వాజేడు: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పేరూరు వైద్యాధికారి రాహిల్ అన్నారు. మండలంలోని పేరూరుపేటలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 45 మందిని పరీక్షించి మందులను అందజేశారు. ఎక్కువగా కీళ్లు, కాళ్ల నొప్పులతో పాటు దగ్గు, జలుబు ఉన్నట్లు గుర్తించామని వైద్యాధికారి తెలిపారు. ఇంటి పరిసరాలను, ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వైద్యశిబిరంలో సంగీత, శకుంతల, శ్రీను, తదితరులు ఉన్నారు.

మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం



సన్మానిస్తున్న కోటగిరి సతీష్‌గౌడ్

టేకుమట్ల: చిట్యాల నూతన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండీ రఫీ, డైరెక్టర్లు నల్లబెల్లి విజేందర్, కనుమరుగుల సంపత్, లింగంపెల్లి కిరణ్‌రావు, తదితరులను చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శ్రీకాంత్, దొంతుల శ్రీనివాస్, క్యాతరాజు రమేష్, తదితరులు ఉన్నారు.